



ఆ ఊరి పేరు రాచకొండ. అక్కడి ఆడపిల్లలూ, మగపిల్లలూ కలిసి బిళ్లంగోడు, కోతి కొమ్మచ్చి, కబడ్డీ లాంటి ఆటలు ఆడటం పరిపాటి. పది-పన్నెండు, పదిహేను సంవత్స రాల వరకు ఉన్న యువతీయువకులు కూడా క్రీడల్లో పాల్గొ నడం అక్కడి జనానికి ఆక్షేపణీయం కాదు. అది పేరుకి ఊరే కాని, మారుమూల నున్న ఓ పల్లెటూరు. హై స్కూలు ప్రత్యేకం గా లేదు గాని, ఏడవ తరగతి దాకా ఉంది. అంత క్రితం లేని ఆరేడు తరగతులు ఆ యేడాదే పెట్టి దాన్ని అప్పర్ ప్రైమరీ స్కూలుగా చేశారు. హై స్కూలు ఎనిమిది, తొమ్మిది, పది తరగ తులు, కళాశాల విద్య అభ్యసించాలంటే డెబ్బై కిలో మీటర్ల దూరం పోవాల్సిందే, వేరే దారే లేదు. పల్లెకు ఒక పక్క అడవి విస్తరించి వుంది. క్రూరజంతు వుల తాకిడి కూడా ఎక్కువే. ఒక వైపు పారుతున్న సెలయేరు, ఇంకో పక్క కొండలు, గుట్టలు. అదో ప్రత్యేకలోకం అంటే బాగుంటుంది.

**మంతెన సూర్యనారాయణరాజు**

మైదానప్రాంతంలో నివసించేవాళ్లు ఎక్కువమంది. పెద్దలూ, పిన్నలూ, ఇటు ఆడ, అటు మగా కూడా, జీవనం కోసం కష్టపడుతుంటారు. పిప్లీ ఆ ఊళ్లో ఆరోతరగతి చదువుతోంది. చిన్నతనం నుంచి ఆమె చాలా ధైర్యవంతురాలు. కబడ్డీ ఆటలో కూతకెళ్తే, తన కన్నా పెద్దవాళ్లని ఈడ్చుకుంటూ ఒకటి-రెండు పాయింట్లు తేలిగ్గా సంపాదించుకొచ్చేది. వారి ఇంట్లో ముగ్గురే పిప్లీ తండ్రి విజయభూషణ్, తల్లి చంద్ర. చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం. రాత్రి సమయంలో క్రూరమృగాల అరుపులు ఆ గ్రామస్థుల్ని మేల్కొలుపుతుంటాయి. విజయ భూషణ్‌కి వున్నది రెండెకరాల పల్లపు వ్యవసాయం. వరి పండి స్తాడు. చేను చుట్టూ కొబ్బరిమొక్కలు పెంచాడు. అవీ కాపు కొచ్చాయి. ఇంటి ముంగిట, వెనక పెరట్లో కూడా కొబ్బరి చెట్లు పెంచాడు.

పిప్లీ స్కూలు లేకపోతే, గేదెని తోలుకెళ్లి అడవిలో మేపు కొస్తుంది. అంతగా కుదరపోతే పచ్చగడ్డి కోసుకొచ్చి పశువును మేపుతుంది. పాలుపెరుగులకు ఆ యింట్లో లోటే లేదు. సెలవుల్లో అడవికి వెళ్లి కట్టెలు కొట్టి, వంటచెరకు మోపుకట్టి తీసుకొస్తుంది. ఊళ్లో పశువుల కాపర్లందరికీ పిప్లీ అంటే ఇష్టం. ఎవరేపని చెప్పినా చెయ్యననదు. ఒక ఆడపిల్లలా కాకుండా, మగపిల్లాడిలా ఆమెను ఆమె తల్లిదండ్రులు పెంచారు. పిప్లీ చదువుతున్న స్కూలు గ్రౌండును ఆనుకుని చాలా ఖాళీ మైదానప్రాంతం ఉంది. అందుకే ఊళ్లో జనం ఎప్పుడూ ఆ ప్రాంతంలోని గడ్డి గాదాన్ని తొలగించి బాగు చేస్తుంటారు. ప్రతీ ఆదివారం అక్కడ సంత జరుగుతుంది. ఆ సంతలో వారికి కావలసిన వస్తువులతో పాటు కూరలూ, అవీ అమ్ముతారు. ఇంకా ఏడాది కోసారి ఆ ఊరి గ్రామదేవత 'వసువు లమ్మ' తీర్థం కూడా అక్కడే నిర్వహిస్తారు. అప్పుడు కోళ్లని, మేకల్ని, గొర్రెల్ని అమ్మవారికి బలి ఇస్తుంటారు.

పావురాలను, కుందేళ్లను, కోతుల్ని, కుక్కల్ని, మచ్చికచేసి, పిప్లీ ఇంట్లో పెంచి వాటితో ఆటలాడుతుండేది. ఒకటి-రెండుసార్లు లేడి పిల్లల్ని పట్టి ప్రేమగా పెంచింది. కాని ప్రతీసారీ ఏదో క్రూర మృగం వాటిని లాక్కుపోయి తినేసేది. ఎంతో ఆనందంగా పెంచుకున్నవాటిని పోగొట్టుకున్నందుకు బాధతో ఆ పిల్ల, రెండు-మూడు రోజులు అన్నం తినేది కాదు. నలుగురూ బతిమాలితే మూడో రోజు ఎంగిలిపడేది. పేదరికం అనేది తెలియకుండా పిప్లీని, భూషణ్, చంద్ర పెంచుకున్నారు. ఒక రోజు రాత్రి తన స్నేహితురాళ్లతో వెన్నెట్లో బంతులాట మొదలెట్టింది. దూరంగా ఎవరో, "ఊళ్లోకి తోడేలు రావడం నే చూశాను. ఆటలు కట్టి పెట్టి ఇళ్లకు పొండి!" అంటూ అరిచారు.

అప్పుడు సరిగ్గా మైదానంలో ఆడుతోంది పిప్లీ.

ఆ హెచ్చరికను విన్న కొంతమంది పిల్లలు భయంతో పారిపోయారు. పిప్లీ వయసే వున్న ఒక పిల్లకు కొద్దిగా కాలు కుంటి. ఆమె మాత్రం పరిగెత్తలేకపోయింది. ఆ పిల్ల పేరు రజియా. ఎక్కణ్నుంచి పొంచి వుందో తోడేలు, ఆమె మీద దాడి చేసింది. రజియా ప్రాణభయంతో కేకలు వేయసాగింది.

ఆలస్యం చెయ్యకుండా పిప్లీ, రజియాని కాపాడాలని, మొల నున్న బటన్ చాకు తీసుకుని దాని మీదికి కురికింది. అది క్రూర మృగమని కూడా ఆలోచించకుండా, తీవ్రంగా దాన్ని ప్రతి ఘటించసాగింది. తోడేలు రజియాని వదిలేసి, పిప్లీ మీద పడింది. ఆమె ముఖం పై కాలిగోళ్లతో రక్కేసింది. చేతి కింద కండ కొరికేసింది. పిప్లీ, ఆ తోడేలు పిల్లను దొరికిన చోట్ల చాకుతో పొడిచేసింది. అది వొంటికి గాయాలై రక్తం కారుతుండగా, బాధను భరించలేక అరుస్తూ అడవిలోకి పారిపోయింది. పిప్లీ బట్టలు చిరిగిపోయాయి. చిరిగిన గుడ్డముక్కను రక్తం కనబడకుండా కట్టు కట్టుకుని, రజియాని తీసుకుని, ఇంటికి బయల్దేరింది పిప్లీ. విజయభూషణ్ కంగారుగా ఎదురొస్తూ పిప్లీని, రజియాను ఇంటికి తీసుకుపోయాడు. చంద్ర, కూతుర్ని చూసి శోకన్నాలు తీసింది. ఆలస్యం చెయ్యకుండా ఏవో ఆకు పసర్లు ఆమె గాయాల మీద పిండి, రక్తం కట్టేలా చేశారిద్దరూ. రజియా తండ్రి, పిప్లీ ధైర్యసాహసాల్ని పొగిడి, భూషణ్‌తో చెప్పి, కూతుర్ని ఇంటికి తీసుకుపోయాడు.

తాను ప్రేమతో పెంచుతున్న కోతికి, ఇంటి ఆవరణలో ఉన్న ఐదారు కొబ్బరి చెట్లు ఎక్కి కాయలు తెంచే తర్ఫీదు ఇచ్చింది. ముందు తను ఎక్కేది. తల్లి చంద్ర ఎంత వద్దని బతిమాలినా వినేది కాదు. రానురాను ఆ కోతితో తీయించిన కొబ్బరికాయల్ని మోయించడం, ఇంకా కొన్ని పనులు చేయిస్తుండేది. తన ట్రైనింగ్ పుణ్యమా అంటూ, చుట్టుపక్కలవాళ్లు అడిగితే వాళ్ల కాయలు తీయించడం, గుట్టలు వేయించడం చేయించేది పిప్లీ, తన కోతి చేత.

000

తోడేలు పిల్ల చేసిన గాయాలు మానేటప్పటికి, పదిహేను పట్టింది. ఎంత బాధ అనిపించినా ఒక్క రోజు కూడా పిప్లీ బడి మానలేదు.

తాను ప్రేమతో పెంచుతున్న కోతికి, ఇంటి ఆవరణలో ఉన్న ఐదారు కొబ్బరి చెట్లు ఎక్కి కాయలు తెంచే తర్ఫీదు ఇచ్చింది. ముందు తను ఎక్కేది. తల్లి చంద్ర ఎంత వద్దని బతిమాలినా వినేది కాదు. రానురాను ఆ కోతితో తీయించిన కొబ్బరికాయల్ని మోయించడం, ఇంకా కొన్ని పనులు చేయిస్తుండేది. తన ట్రైనింగ్ పుణ్యమా అంటూ, చుట్టుపక్కలవాళ్లు అడిగితే వాళ్ల కాయలు తీయించి, గుట్టలు వేయించడం చేయించేది పిప్లీ, తన కోతి చేత.

చంద్ర అక్క కాళి, పట్నం నుంచి చెల్లెల్ని చూడాలని రాచ కొండకు వచ్చింది. కాళి భర్త ఇసాక్, సర్కస్‌లో చాలాకాలం నుండి పనిచేస్తున్నాడు.

కాళి చెల్లెలు ఇంట్లో అడుగుపెట్టేసరికి, పిప్లీ కుందేలుకు ఏవో గింజలు తినిపిస్తోంది. పండు కోతి పిప్లీ తలలో పేలు చూస్తోంది. పెద్దమ్మను చూడగానే పిప్లీ ఎదురెళ్లి, "పెద్దమ్మా బాగున్నావా!" అంటూ ఆమెను కౌగిలించుకుంది.

చాలా కాలం తర్వాత తన ఇంటికి వచ్చిన అక్కను చూసి చంద్ర ఆనందంతో ఎదురెళ్లి ఆమె చేతిలో లగేజీ తను అందుకుంది. 'లోపలికి రా' అంటూ లోనికి తీసుకొచ్చింది.

కాళి, ఇసాక్ దంపతులకు పిల్లలు లేరు. పిప్లీ చేతిమచ్చల్ని గుర్తించి 'ఏమయ్యిందే' అంటూ ఆరా తీసింది కాళి. ఎటూ మాట్లాడలేదు పిప్లీ.

చంద్ర ఉండబట్టలేక అక్కతో "ఏం చెప్పమంటావు అక్కా! ఎవరో తన స్నేహితురాల్ని రక్షించడం కోసం తోడేలు పిల్లతో పోట్లాడింది. ఆ పిల్ల బ్రతికింది. తనతో పోట్లాడినందుకు తోడేలు దీని ముఖాన్ని రక్కింది, కండను పీకింది" అంది. కాళి, పిప్లీని ముద్దాడుతూ, "గుడ్! అదీ! ఆడదై పుట్టినా తోడేళ్ని జయించగలిగిందంటే మాటలా? ఎంత కలేజా కావాలి క్రూర జంతువుతో పోట్లాడడానికి!" అంది.

ఆ రోజు విజయభూషణ్ వదినగారు వచ్చిందని కోడికూర వండించాడు. రాత్రి పొద్దుపోయేదాకా అక్కడా చెల్లెళ్లిద్దరూ ఎన్నో కబుర్లాడుకున్నారు.

చంద్ర అక్కను, "బావ పని చేసే సర్కస్ కంపెనీ ఎలా నడుస్తోంది?" అని అడిగింది.

"చంద్రా! లోగడ జంతువుల్ని మచ్చిక చేసుకుని తెచ్చి ప్రదర్శించే వీలుండేది. అప్పుడు, పెద్దా, చిన్నా జంతువుల గోల లేదనుకో కాని, ఈ మధ్య సుప్రీం కోర్టు వన్యప్రాణిసంరక్షణ చట్టం ద్వారా కొన్ని జంతువుల ప్రదర్శనకి నిషేధం విధించింది కదా! అందుచేత కొత్తగా, ఇప్పుడు సింహాలు, పులులు, ఎలుగు బంట్లు, కోతులు, కుక్కలతో ఫీట్లు చేయించే అవకాశం లేకుండా పోయింది. సర్కస్ వ్యాపారం కూడా అదివరకట్లా లాభాల బాటలో నడవడం లేదు. ఏవో ఉన్నవాటితో కంపెనీ నడిపిస్తున్నాడు ఓనర్. ఏనుగుల వరకూ పరవాలేదనుకో!" అంది, తేలిగ్గా నిట్టూరుస్తూ.

"ఏమిటో ఈ సర్కసుల్లో క్రూరజంతువులతో మనిషికి నిత్యం ప్రాణసంకటమే కదక్కా! నా మాట విని హాయిగా మీరిద్దరూ మా పల్లెటూరొచ్చేయండి. ఎలాగూ పిల్లా, పీచూ మీకు లేరుగా. మాతో పాటే కలో, గంజో తాగి కాలక్షేపం చెయొచ్చు" అంది చంద్ర.

"అది కాదు చంద్రా! మన పిప్లీ చురుకైన పిల్ల. వచ్చే ఏడాదితో దాని చదువు ఆపేయాలిగదా! అందుకని నా మాట విని మార్షల్ ఆర్ట్స్, మర్మకళలు, జిమ్నాస్టిక్స్, ఫ్లోర్ ఎక్సర్‌సైజులు నేర్పిస్తే చక్కగా మా వారి సర్కస్ కంపెనీలో బోలెడు జీతం ఇస్తారు. మీ బావ ఉన్నారు, అన్నీ ఆయనే చూసుకుంటారు" అంది కాళి.

చంద్ర ఆలోచనలో పడిపోయింది. కాళి, తిరిగి చెల్లితో, "ఇంకా సైకిల్ విన్యాసాలు, వెల్లకిలా పడుకుని కాళ్లతో స్టాండ్ మీద బాస్కెట్ ఆడటం వంటివి ఆయన ప్రాక్టీసు ఇస్తారు. మంచి కుర్రా డు దొరికితే అక్కడే దానికి ముడెట్టేయొచ్చు. నీ కూతురు నా కూతురు కాదా ఏమిటి? మాకు మాత్రం వేరే ఎవరున్నారు

కనుక!" అంది.

చంద్ర మౌనంగా ఉండిపోయింది.

000

కాళి పుణ్యమా అంటూ, పిప్లీ చదువు ఆరవతరగతిలోనే కొండెక్కిపోయింది. సహజంగానే చురుకైన పిల్ల కాబట్టి ఎనిమిది మాసాల్లోనే పిప్లీ, పెద్దమ్మ భర్త ఇసాక్ శిక్షణలో అన్నింట్లో రాణించ గలిగింది. సైకిల్ విన్యాసాలు, జిమ్నాస్టిక్స్, మార్షల్ ఆర్ట్స్, రింగ్ ఆఫ్ డెత్ వంటి కష్టతరమైన ఫీట్లు అవలీలగా వచ్చేశాయి. వాటికి తోడన్నట్టు ఆమె యౌవనం పువ్వులా వికసించసాగింది. కాళి, పిప్లీని పౌష్టికాహారం తినమని పదేపదే బోధించేది. సర్కస్ మెస్‌లో మత్స్యమాంసాలు, పాలు, గుడ్లు, అన్నీ రోజూ తింటూండేది. నీచు లేనిదే ముద్దముట్టని స్థితి అక్కడి జనాలది. మంచి రోజు చూసి, ఇసాక్, సర్కస్ యజమానితో మాట్లాడి పిప్లీని సర్కస్ కళాకారిణిగా పరిచయం చేశాడు.

సర్కస్ యజమాని కోదండానికి, పిప్లీని పరిచయం చేసిన నాటి నుండి ప్రతి షోకీ, జనం తండోపతండాలుగా రావడం సంతోషం కలిగించింది. ఇంకా చెప్పాలంటే, ఆ సర్కస్‌కి పిప్లీ ఓ ఆకర్షణ. ఆమె ప్రదర్శించే ఫీట్లు స్పెషల్ ఎట్రాక్షన్ అయ్యాయి. అదే సమయంలో వేరే సర్కస్ లోంచి వచ్చి చేరిన మరో ఇద్దరు కేరళ సిస్టర్స్‌నీ, కోదండం ప్రమోట్ చేసుకున్నాడు. ఇన్ని ఆకర్షణలతో ఆ సర్కస్ జాతకమే మారిపోయింది. ఎక్కువమంది మహిళల్ని ప్రోత్సహించి, వారికి ప్రత్యేకశిక్షణ ఇప్పించి, కొత్త విన్యాసాలు ప్రవేశ పెట్టించాడు కోదండం. దినదినాభివృద్ధి పొందుతూ ఆ సర్కస్ పూర్వవైభవం సంతరించుకుంది.

వినోదం కోసం అవతరించింది సర్కస్ కళ. నిన్నటి దాకా ప్రేక్షకుల్ని జంతువుల విన్యాసాలతో అలరించి, వాసి తగ్గుతున్న వేళ, స్త్రీలను ప్రమోట్ చెయ్యడంతో నూతనోత్సాహం ఏర్పడింది. తాడు మీద నడుస్తూ ఫీట్స్ చెయ్యడంలో కేరళ అమ్మాయిలిద్దరికీ బాగా ప్రవేశం ఉంది. వయస్సుతో వచ్చిన మార్పు కారణంగానో లేక ఆరోగ్యం బాగుండకో, వారిలో పెద్దమ్మాయి రోప్ విన్యాసం చేస్తూ కాలుజారి పడబోయింది. పిప్లీ, పరిగెట్టుకుంటూ వచ్చి, ఆమెను కాపాడింది. నాలుగు సంవత్సరాల పాటు ఆ సర్కస్‌ని అంటిపెట్టుకుని వుండి పిప్లీ, నాలుగురాళ్లు వెనకేసింది. కేరళ సిస్టర్స్‌లో చిన్నమ్మాయి, షూటింగ్ విన్యాసం నేర్పుగా ప్రదర్శించడంలో దిట్ట. తల్లిదండ్రు లకు డబ్బు పంపడంతో, పిప్లీ సొంత ఊళ్లో, వారు నాలుగు గదుల డాబా కట్టుకోగలిగారు.

పేరు బాగా పాపులర్ అయ్యాక, ఐదో సంవత్సరంలో పిప్లీ స్వగ్రామానికి వెళ్లింది. తండ్రి వయసు పైబడుతున్నకొద్దీ ముఖంలో ముడతలు కనబడుతున్నాయి. కళ్లు ఆనక అవస్థలు పడసాగాడు. తల్లి కూడా, వయసుకు మించిన వార్ధక్యం వచ్చి నట్లు జుట్టంతా బాగా నెరిసిపోయింది. కళ్ల కింద నల్లని చారలు అలముకున్నాయి. రెండు రోజులు పుట్టిన ఊళ్లో పాత స్నేహితులందరి మధ్యా ఆనందంగా గడిపింది పిప్లీ. మూడోరోజు తల్లినీ, తండ్రినీ తీసుకుని, పెద్దమ్మ ఇంటికి బయల్దేరిపోయింది.

> సర్కస్ ఒక ఊరి నుండి మరో ఊరికి తరలిపోతూంది. ఎలుగుబంట్లని, చిరుతని బోనులో నుంచి తీసుకుపోతున్నారు. తలుపు సరిగా లేకో ఏమిటో, చిరుతపులి తప్పించుకుంది. జనావాసాల మీదపడింది. ప్రజలు గగ్గోలు పెట్టసాగారు. సర్కస్ జనాల కింక దడ పుట్టుకువచ్చింది. వలలూ, హంటర్లూ వేసుకుని దాన్ని వెంబడించారు. మొదట్లోనే ఒకరి పెరట్లో కట్టిన ఆవుదూడను పట్టుకుని భోంచేస్తుండగా వల విసిరి, పైకెత్తి బోను లో పడేశారు.

విజయభూషణ్‌ని ముందు ఒక కంటి డాక్టర్‌కి చూపిస్తే చత్వారం వచ్చింది అని చెప్పాడు. వెంటనే కంప్యూటర్ మీద చూపించి అతనికి కళ్లకు జోడు వేయించింది. తల్లికి రక్తహీనత ఎక్కువగా వుందని టాబ్లెట్స్, టానిక్కు డాక్టర్ రాసిస్తే, మందులూ, అవీ కొనిచ్చింది పిప్లీ. ఇంకా తండ్రికీ, తల్లికీ తలో నాలుగు జతల బట్టలూ తీయించి, బస్సు ఎక్కించింది. కూతురికి పెళ్లీడొచ్చిన సంగతి భర్తకు చెప్పి, సంబంధం చూడమని కాళికి చెబుదామనుకుంది చంద్ర. కాళి కూడా ఆ ప్రసక్తే తీసుకు రాలేదు. ఇంటికి తిరిగొచ్చిందన్న మాటే గాని, చంద్రకి ఎంత సేపూ కూతురిని గురించిన పెండ్లి ధ్యాసే పట్టుకుంది. భర్తతో ఆ ముక్కే చెప్పింది.

'దేనికైనా ఆ ఘడియ రావాలిగా' అన్నాడు భూషణ్.

000

పిప్లీతో కాళి, "మీ అమ్మని ఒక్కసారి పట్నం వచ్చి డాక్టర్‌కి చూపించుకువెళ్లమంటూ ఉత్తరం రాయ" మంది. తల్లికి ఉత్తరం రాసింది పిప్లీ.

"నువ్వు ఇప్పటికైనా పెళ్లి చేసుకోవడానికి అంగీకరిస్తావంటేనే నేనొచ్చి డాక్టర్‌కి చూపించుకుంటా"నని చంద్ర జవాబు రాయించింది. గత్యంతరం లేక అలాగేనని పిప్లీ జవాబు రాస్తే, నచ్చజెప్పి భార్యను పట్నం తీసుకొచ్చాడు విజయభూషణ్. ముందు డాక్టర్‌కి చంద్రని చూపించింది పిప్లీ. ఆరోగ్యం పరవాలేదని, మళ్లీ కొన్ని మందులు మార్చి రాసింది లేడీ డాక్టర్. తిరిగి మందులు కొనిచ్చి, తల్లితో అవి ఎలా వాడాలో చెప్పింది.

కాళిని, పిప్లీ పెళ్లి గురించి పోరింది చంద్ర. ఇసాక్ మరదలితో "దీనికప్పుడే పెళ్లేవిటి? అప్‌కమింగ్ సర్కస్ ఆర్టిస్ట్ తను. బోలెడు భవిష్యత్తుంది ఇంకా" అంటూ మంచి మాటలు చెప్పి, తోడల్లుడినీ, చంద్రనీ బస్సు ఎక్కించేశాడు. పిప్లీ, తల్లితండ్రులకు ఖర్చులకు పదివేల రూపాయలిచ్చింది. డబ్బు అవసరం అనిపిస్తే ఇబ్బంది పడకండని చెప్పింది.

కోదండం, మరో సర్కస్ యజమాని అమ్ముతుంటే ఓ చిరుతపులిని వీలైన రేటు పెట్టి కొన్నాడు. అది చాలా టక్కరిది. ఇసాక్ దాన్ని మచ్చిక చేసుకుని తర్ఫీదు ఇద్దామని, తన అధీనంలో ఉంచుకున్నాడు.

అవతలి సర్కస్‌వాడు చిరుతని అమ్మడానికి కారణం లేకపోలేదు. ఒక పట్టణంలో ప్రదర్శన జరుగు తున్నప్పుడు భారీ వర్షాలు కురిశాయి. షో అయిపోయాకా వాన వెలిసిపోయాక, ఒక పదేళ్ల కుర్రాడు, దాని బోను దగ్గరికెళ్లి నిలబడ్డాడు. బక్క నక్క లాగున్న వాణ్ని పట్టి లోపలికి లాక్కుని మెక్కేసింది, చిరుత. అప్పుడు గోలగోలయ్యింది.


'ఇక లాభం లేదు. ఇది నరమాంసం తినమరిగింది. జనాన్ని

చంపుకు తింటుం'దని గ్రహించి, తెలివిగా పద్నాలుగు వేలకు అమ్మి తన బరువు తగ్గించుకున్నాడు, ఆ యజమాని.

సర్కస్ కంపెనీ యజమాని కోదండం మీద కూడా అది ఒకటి -రెండుసార్లు దాడి చేయబోయి, ఇసాక్ బెత్తంతో కరెంట్ షాక్ దెబ్బలు తింది. పైగా ఇది ఆడ చిరుత!

ఇసాక్ ఎంత దాన్ని సర్కస్‌లో ఉపయోగిద్దామన్నా కొరకరాని కొయ్యలా తయారయ్యింది. దీనికి తిండి దండగ అనిపించింది అందరికి. ఒక రోజు బోను డార్మెంటరీలోని ఒక సెల్ లోంచి రెండో సెల్‌లోకి మారుస్తున్న వర్కర్ని, కాళ్లు దొరకబుచ్చుకుని రెండూ కొరికి రక్తం రుచి చూసింది.

సమయానికి పిప్లీ అక్కడికొచ్చి, దాన్ని హంటర్‌తో ఫుట్ బాల్ ఆడితే, ఆమె మీదికి ఎగిరింది. పిప్లీ దెబ్బలకు భయపడి పిల్లిలా పారిపోయి, ఒక మూల నక్కగానే షట్టర్ మూసేసింది. ఆమె ఇసాక్ సలహాతో రెండు రోజులు ఆహారం పెట్టలేదు చిరుతకి. దానితో కొంత రోగం కుదిరినట్ల యింది. కానీ అది దాని గుణం మానలేదు.



సర్కస్ ఒక ఊరి నుండి మరో ఊరికి తరలి పోతూంది. ఎలుగు బంట్ల ని, చిరుతని బోనులో నుంచి తీసుకు పోతున్నారు. తలుపు సరిగా లేకో ఏమిటో, చిరుతపులి తప్పించుకుంది. జనావాసాల మీదపడింది. ప్రజలు గగ్గోలు పెట్టసాగారు. సర్కస్ జనాల కింక దడ పుట్టుకువచ్చింది. వలలూ, హంటర్లూ వేసుకుని దాన్ని వెంబడించారు. మొదట్లోనే ఒకరి పెరట్లో కట్టిన ఆవుదూడను పట్టుకుని భోంచేస్తుండగా వల విసిరి, పైకెత్తి బోను లో పడేశారు.

ఇది పద్ధతి కాదనీ, దీన్ని వదిలించుకోకపోతే అప్రతిష్ఠ కలిగేలా ఉందనీ, ఇసాక్ కోదండంతో చెప్పాడు. దాన్ని అమ్ముతామని కోదండం, నలుగురికీ చెప్పాడు. 'దాని చరిత్ర తెలిసి కొంటే మన పనీ గోవిందా' అని, ఎవరూ కొనడానికి ముందుకు రాలేదు. జంతుప్రదర్శనశాల వాళ్లని అడిగితే, 'ఉన్నవాటినే మేపలేక ఛస్తున్నాం. ఫ్రీగా ఇస్తామంటే పుచ్చుకుంటాం' అన్నారు. 'పద్నాలుగు వేల కరుకులు పోసి కొన్న దీన్ని ఊరికే దానం చెయ్యడమా? ఏం జేస్తాం! సరే' అని వాళ్లకివ్వడంతో, దాని పీడ విరగడయ్యింది.

కోదండం కొడుకు బబ్లూ లండన్‌లో ఉన్నతవిద్య నభ్యసించాడు. కొద్దిరోజుల క్రితమే ఇండియా కొచ్చాడు. తండ్రి సర్కస్ ప్రదర్శనలిస్తున్న ఊరికి జీప్ మీద బయల్దేరాడు. కోదండాన్ని పలకరించి, ఇసాక్‌తో వస్తున్న మెరుపు తీగ పిప్లీని చూశాడు. తొలిచూపులోనే, ఆమె తనకు భార్య కావాలనుకున్నాడు బబ్లూ. 'నాన్నా, నేనా అమ్మాయిని పెండ్లాడతాను' అని, తన అభిప్రాయం తండ్రి చెవిలో చెప్పాడు.

ఇసాక్, కోదండాన్ని పక్కకు రమ్మని దూరంగా తీసుకు పోయాడు. పిప్లీ, బబ్లూ ఒకరినొకరు పలకరించుకున్నారు. ఒకరి ఇష్టానిష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరి మనసులూ కలి శాయి. తిరిగి కోదండం, ఇసాక్‌తో అక్కడికి వస్తూండ గానే, పిప్లీ, బబ్లూ ఇద్దరూ ముందు కోదండం పాదాలకు నమస్కరించారు. తర్వాత ఇసాక్ పాదాలకు నమస్కరించారు. ఆ ఇద్దరి పెద్దలూ వారిని దీవించారు.


పరిస్థితి తెలిసి, కేరళ సిస్టర్స్, రెండు పూలదండల్ని రెండు ఏనుగులకు అందించారు. తెలివి గల ఏనుగు ఓ దండ బబ్లూకిస్తే, అది పిప్లీ మెళ్లో వేశాడు. ఆడ ఏనుగు ఓ దండను పిప్లీ కిచ్చింది. దాన్ని బబ్లూ మెళ్లో వేసింది పిప్లీ. శాస్త్రయుక్తంగా విజయభూషణ్, చంద్ర, కాళి, ఇసాక్, కోదండం మలయాళం సిస్టర్స్, ఇంకా అందరు సర్కస్ కళాకారుల సమక్షంలో వారి పెండ్లి వైభవంగా జరిగింది.

బబ్లూ, తండ్రి తర్వాత సర్కస్ నిర్వహణను తన భుజస్కంధాల మీద వేసుకున్నాడు. ఇసాక్‌తో బాటు పిప్లీ కూడా పూర్వపు ఫీట్లు చెయ్యకుండా, కొత్తగా సర్కస్‌లో చేరేవారికి తర్ఫీదు ఇవ్వసాగింది. కాలానుగుణంగా సర్కస్‌కి పాత పేరు ముందు 'న్యూ గ్రాండ్ ' అనే కొన్ని అక్షరాలు కలిపారు. ఎక్కడో అడవిలో పూసిన మల్లెపూవు పిప్లీ. ఇవ్వాళ ఆమె వయసుకూ, సాగసుకూ సంసారం అనే తావి అబ్బింది.

సో పిప్లీ ఈజ్ గ్రేట్!

---

## గుస గుసలు



"ఇటీవల, హీరోయిన్‌తో ఆమె తల్లి గారు షూటింగులకు రావ టం లేదేమిటి?"

"ఆవిడొస్తే, హీరోయిన్‌కు బదులుగా ఆవిడ గురించే గుసగుసలు బయల్దేరుతు న్నాయిట మరి...!"


## ఫలితం



"మిమ్మల్ని భోజనంలో కారం, ఉప్పు, పులుపు, నెయ్యి, తగ్గించమని చెప్పాను కదా, ఏదైనా ఫలితం దక్కిందా?"

"ఓ... పచారీ దుకాణంలో బిల్ నెలకో రెండొందల రూపా యలు తగ్గిందండీ!"

## ఏం జబ్బు?



డాక్టర్: ఈ రోగాన్ని నయం చేసే అవకాశాలే లేవు!

రోగి: అంతలాంటి జబ్బేమిటి డాక్టర్?

డాక్టర్: అదితెలిస్తే నేనెప్పుడో నయం చేసుండేవాణ్ని కాదా?!